
1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 25 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఉద్యమాలకు ఊపిరి



- తొలిదశ ప్రత్యేక పోరులో గజ్వేల్‌లో స్థానికులపాత్ర గొప్పది
- తెలంగాణ తొలి సీఎం ఇక్కడినుంచే ఎన్నిక

ఇప్పటివరకు గజ్వేల్ నుండి పోటీ చేసి గెలిచిన శాసనసభ్యులు

- 1952 పెండ్యం వాసుదేవరావు (పిడిఎఫ్)
- 1957 జీబీ ముత్యాలరావు (పిడిఎఫ్)
- 1958 ఆర్ నరసింహ రెడ్డి (కాంగ్రెస్) ఉప ఎన్నికల్లో..
- 1962 స్వతంత్ర అభ్యర్థిగా సైదయ్య గెలుపు (తిరిగి కాంగ్రెస్లో చేరిక)
- 1967 గజ్వేల్ సైదయ్య (కాంగ్రెస్)
- 1972 గజ్వేల్ సైదయ్య (కాంగ్రెస్)
- 1978.. గజ్వేల్ సైదయ్య (కాంగ్రెస్)
- 1983. స్వతంత్ర అభ్యర్థి అల్లం సాయిలు విజయం తర్వాత టిడిపిలో చేరిక
- 1985 బెజ్జం సంజీవరావు (టిడిపి)
- 1989 జెట్టి గీతారెడ్డి (కాంగ్రెస్)
- 1994 డాక్టర్ విజయ రామారావు (టిడిపి)
- 1999 బెజ్జం సంజీవరావు (టిడిపి)
- 2004 జట్టి గీతారెడ్డి (కాంగ్రెస్)
- 2009 తూముకుంట నర్సారెడ్డి (కాంగ్రెస్) జనరల్ స్థానం
- 2014 కల్వకుంట్ల చంద్రశేఖర రావు (బీఆర్ఎస్)
- 2018 కల్వకుంట్ల చంద్రశేఖర రావు (బీఆర్ఎస్)

నవ తెలంగాణ- గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో సంచలన రాజకీయాలకు గజ్వేల్ కేంద్ర బిందువనే పేరు ఉంది. ఇక్కడ నేతలు రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయిలో ఉన్నారని చెప్పాలి. ఇక్కడ ఏ పార్టీ విజయం సాధిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్ ఉంది. దీన్ని విశ్వసించే సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడిన తర్వాత గజ్వేల్‌ను ఎంచుకున్నట్లు చెబుతుంటారు. గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, కొండపాక, మనోహరాబాద్, తూప్రాన్, కుక్కునూరు పల్లి మండలాలు ఉన్నాయి. గజ్వేల్ నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. నియోజకవర్గంలో 179 గ్రామపంచాయతీలు ఉన్నాయి.

తొలి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగింది

తొలి తెలంగాణ ఉద్యమం గజ్వేల్ నియోజకవర్గంలో ఉవ్వెత్తున సాగిందని, 1969లో గజ్వేల్ ఇంద్రపార్క్ వద్ద జరిగిన ర్యాలీలో గజ్వేల్ పట్టణం చెందిన ఐల నర్సింలు అనే విద్యార్థి పోలీస్ కాల్పుల్లో మృతి చెందారు. 70 మంది స్థానికులను అరెస్టు చేసి వరంగల్,, కరీంనగర్ జిల్లాలో ఏడాది కాలం జైలు జీవితాలు గడిపారు. ఇటీవల మృతి చెందిన ప్రజా యుద్ధనౌకగా పేరు పొందిన గద్దర్ సైతం గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ కావడం విశేషం.

జనరల్ స్థానం

1952 నుంచి 1962 వరకు జనరల్ స్థానంలో రెండు పర్యాయాలు కొనసాగింది. 1962 నుండి 2004 వరకు ఎస్సీ రిజర్వేషన్ స్థానంగా కొనసాగింది. ఇక్కడ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన నేతలు నాయకత్వం పెద్దగా లేకపోవడంతో ఎక్కువ మంది స్థానికేతరులే ఎన్నిక అవుతూ వచ్చారు. స్థానికులైన గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన గజ్వేల్ సైదయ్య, కొండపాక మండలం ఎర్రవలికి చెందిన అల్లం సాయిలు స్థానికులుగా పోటీ చేసి విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి రాజకీయ సమీకరణాలు మారినాయి. కాంగ్రెస్, టిడిపి అగ్రకులాల ఆధిపత్యంతో స్థానికేతురులను కాంగ్రెస్ నుండి గీతారెడ్డి రెండుసార్లు, తెలుగుదేశం పార్టీ నుండి బెజ్జం సంజీవరావు రెండుసార్లు, డాక్టర్ విజయ రామారావు ఒక్కసారి ఎమ్మెల్యేగా కొనసాగారు. ఇక్కడి అగ్రకులాల మాటలు వినకపోతే స్థానికేతురులైన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ టిడిపి నాయకులు మార్చి కొత్త వ్యక్తులు తీసుకొచ్చే వారు. వారి ఆధిపత్యాన్ని చలాయించారు. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా 2009 లో గజ్వేల్ జనరల్ గా మారింది. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులకు అవకాశం వచ్చి కాంగ్రెస్ పార్టీ నుండి నర్సారెడ్డి, టిడిపి నుండి వంటేరు ప్రతాప్ రెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సారెడ్డి విజయం సాధించారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో ఆ పార్టీ అధినేత కెసిఆర్ గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం సెంటిమెంటును గౌరవించి ఇక్కడి నుండి పోటీ చేసి విజయం సాధించారు. రెండోసారి కూడా 2018లో ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధించారు. కాంగ్రెస్ నుండి నర్సారెడ్డి, ఒకసారి కాంగ్రెస్ ఉంది, మరోసారి టిడిపి నుండి పోటీ చేసి ప్రతాప్ రెడ్డి సైతం కెసిఆర్ చేతిలో ఓటమి చెందారు.

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్

కాంగ్రెస్, టిడిపి పార్టీలకు గజ్వేల్ అసెంబ్లీ స్థానం కంచుకోటగా ఉండగా తెలంగాణ ఉద్యమంతో ఒకసారి వెనుకకు వెళ్లింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ 2014 తొలి ఎన్నికల్లో బరిలో దిగి 86,372 ఓట్లు సాధించి 19,218 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రత్యేక రాష్ట్రం తొలి ముఖ్యమంత్రిగా రికార్డ్ సాధించారు. దీంతో గజ్వేల్ సరికొత్త రికార్డు నమోదు చేసుకుంది. 2018లో రెండవసారి సీఎం కేసీఆర్ పోటీ చేసి 1,25,444 ఓట్లు దక్కించుకొని 58,290 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడు మూడోసారి రంగంలో ఉండి ముఖ్యమంత్రి కావాలని సెంటిమెంట్తో గజ్వేల్ ని ఎంచుకున్నారు.

సామాజిక ఉద్యమకారుడు ఖీజర్‌యాపై చూపు ఎటువైపు



నవ తెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలుగా వివిధ రూపాల్లో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న షేకాపూర్ గ్రామానికి చెందిన ఖీజర్‌యాపైను ఆకర్షించేందుకు వివిధ రాజకీయ పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అధికార పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు బీఆర్ఎస్‌లో చేర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్, నేలకల్, ఝరాసంగం, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని వివిధ వర్గాలకు చెందిన ప్రార్థన మందిరాల మరమ్మతులు ఆయా వార్డులలో, కాలనీలలో, గ్రామాలలో, తండాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు గొట్టపు బావులు లాంటి అనేక కార్యక్రమాలకు చేపడుతూ వస్తున్నారు. ఎవరైనా నిరుపేదలు అనారోగ్యాలకు గురైనట్లు తెలిస్తే వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నారు. యువతకు ఉత్సాహాన్ని కలిగించేందుకు వివిధ రకాల అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చక్కెర పరిశ్రమ గత యజమాన్యం బాకీ ఉన్న డబ్బులను రైతులకు చెల్లించి ఈ సంవత్సరం క్రషింగ్ చేసేందుకు ముందుకు వచ్చారు. చక్కెర పరిశ్రమ యజమాన్యం పని అయిపోయింది పరిశ్రమను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయిస్తారు అన్న ఊహాగానాలు అధికమై పరిశ్రమలు కాపాడాలని రైతులు పెద్ద ఎత్తున రైతులు ఉద్యమాలు చేసిన విషయం తెలిసింది. తక్షణమే స్పందించిన ఖీజర్ పరిశ్రమలో పెద్ద మొత్తంలో పెట్టుబడిని బట్టి రైతులకు బకాయి ఉన్న డబ్బులను కొంతమేరకు చెల్లించి కార్మికులకు విధులలో తీసుకొని పరిశ్రమలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తాను తన కుటుంబం కూడా అట్టడుగు వర్గం నుండే అభివృద్ధి చెందింది. వ్యవసాయ కుటుంబంలో పుట్టాను కనుక ఎట్టి పరిస్థితిలో ప్రజెంట్ షుగర్ పరిశ్రమ మూతపడడానికి ఆస్కారం లేదని జిల్లా కలెక్టర్ సమక్షంలో పరిశ్రమను కొనసాగించేందుకు కావాల్సిన నిధులను సమకూరుస్తూ జిల్లా ఉన్నత అధికారులు, మంత్రి హరీష్‌రావు మన్ననలు పొందారు. ఖీజర్ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర వేసుకోవడంతో వివిధ పార్టీల వారు ఆయనను తమ వైపు లాక్కునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న గుసగుసలు వినబడుతున్నాయి. ఖీజర్ ఏ పార్టీలోనైనా చేరుతారా స్వచ్ఛందంగానే తమ కార్యక్రమాలు చేపడతారా అన్న విషయమై వేచి చూడాలి మరి.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పోటాపోటీ ప్రచారం





నవతెలంగాణ-నిజాంపేట

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి రాజకీయ పార్టీ నాయకుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాత్రమే టికెట్లు ఖరారు చేశాయి. ఈ రెండు పార్టీల అభ్యర్థులు మండలంలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు గతంలో కంటే ప్రస్తుతం మండలం అభివృద్ధి బాటలో నడుస్తుందనీ, ఈసారి గెలిపించినట్లయితే ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాటిస్తున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోనే నివాసమంటూ ప్రతిరోజు ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకొని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు మండలంలో గ్రామ గ్రామాన బోర్లను వేయించారు. కొంతమంది అనాథలకు, భర్తను కోల్పోయిన వారికి చేయూతగా నిలిచి వారి పేరు మీద డబ్బులు డిపాజిట్ చేయడం జరిగింది. తతను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మండలాన్ని నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానంటూ మైనంపల్లి రోహిత్ వాగ్దానాలు చేస్తున్నాడు. ప్రజలకు ఇంకా ఎక్కువ సేవ చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాడు. మండలంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారమే జోరుగా నువ్వా? నేనా? అనే విధంగా కనిపిస్తున్నది. ఇంకా బీజేపీ అభ్యర్థిని మాత్రం ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత రాజకీయ సమీకరణాలు మారవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- ఈసారి సైలెంట్ ఓటింగ్
- 80 సీట్లు తగ్గకుండా కాంగ్రెస్ విజయం సాధిస్తుంది
- మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ- కౌడిపల్లి





అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని, ఈసారి సైలెంట్ పోలింగ్ జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ 80 సీట్లు తగ్గకుండా గెలుస్తుందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని స్వర్గీయ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిషన్ రెడ్డి భార్య ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, కుమారుడు చిలిపిచెడు మాజీ జడ్పిటిసి శేష సాయి రెడ్డి స్వగృహానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, గాలి అనిల్ కుమార్, ఆవుల రాజిరెడ్డిలు వచ్చి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ కుటుంబ సభ్యులంతా తనకు బాగా తెలిసిన వారిని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని కోరారు. సోదరీమణి చిలుముల సుహాసిని రెడ్డి, సోదరుడు శేష సాయి రెడ్డి పార్టీలోకి వస్తే తగిన స్థానం ఇచ్చి అండగా ఉంటామన్నారు. గతంలో సిపిఐ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా చేసిన విఠల్‌రెడ్డి తనకు తండ్రి సమానులుగా ఉండేవారని, ఎప్పుడు పిలిచినా హనుమంతరావు అని పిలిచేవారని, నేను సాంప్రాట్ స్పిన్నింగ్ మిల్స్ లో పోటీ చేసినప్పుడు పి జనార్ధన్ రెడ్డికి వారు కాంగ్రెస్ అభ్యర్థిగా, నేను టిడిపి అభ్యర్థిగా పూర్తి మద్దతు తెలిపారు. వ్యక్తిగతంగా వచ్చి సాంప్రాట్ స్పిన్నింగ్ మిల్ లో ప్రచారం చేశారని, వారిని నేను నా ఖంఠంలో ఊపిరి ఉన్నంతవరకు మర్చిపోనన్నారు. వారి కూతురు సుహాసినిరెడ్డి సిపిఐ టైంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు మహిళా అధ్యక్షురాలుగా పనిచేసే టీఆర్ఎస్ లో కూడా ఒక ఒప్పందంతో ముందుకు వచ్చారన్నారు. 2014లో టికెట్ ఇస్తామని మోసం చేసి ఈరోజు కూడా మభ్యపెడుతూ ఏ పదవి ఇవ్వలేదన్నారు. శేష సాయిరెడ్డి అమెరికా నుంచి వచ్చి చిలిపిచెడ్ జడ్పిటిసిగా గెలిచి మూడున్నర సంవత్సరాలకే పార్టీ చేసిన అవహేళనకు నచ్చలేక రాజీనామా చేశారన్నారు. వారు కాంగ్రెస్ లోకి వస్తే మంచి భవిష్యత్తు ఉండడంతో పాటు సముచిత న్యాయం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీకి తగ్గట్టుగా ఫామ్ చేస్తుందని కిషన్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటూ అన్యాయం జరగకుండా అందరూ మద్దతు ఇస్తామని పిలుపునిచ్చారు.

23 సంవత్సరాలుగా అవమానమే

23 సంవత్సరాలుగా మా కుటుంబానికి పార్టీ అవమానమే చేస్తుందని స్వర్గీయ కిషన్ రెడ్డి భార్య చిలుముల సువాసిని రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలుగా మా కుటుంబం రాజకీయాల్లో పని చేస్తుందని, స్వర్గీయ విఠల్‌రెడ్డి సిపిఐతో బడుగు బలహీన వర్గాలతో ఉంటూ ప్రజల ఆదరణ పొందాలని, 60 సంవత్సరాల నుంచి చిలుముల వంశస్తులు రాజకీయాల్లో కొనసాగుతున్నారని, ఈసారి అది మిస్ అవుతున్నామని, తనకు బాధగా ఉందన్నారు. 60 సంవత్సరాల నుంచి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయకుండా వారి నిర్ణయం మేరకే ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ విషయమై నెల రోజుల నుంచి కార్యకర్తల నుంచి ఒత్తిడి భరించలేక కార్యకర్తల నిర్ణయం మేరకే మా నిర్ణయం ఉంటుందన్నారు. స్వర్గీయ కిషన్ రెడ్డి కుమారుడు శేష సాయి రెడ్డి మాట్లాడుతూ 2001లో బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పుడు జెండా ఎగిరేయడానికి గద్దెలు దిక్కులేకుండేనని, నర్సాపూర్ నియోజకవర్గంలో 27 గ్రామపంచాయతీలకు ఒక మునిసిపాలిటీ ఉండేదని, ప్రతి గ్రామంలో మేము కట్టిన గద్దలే దిక్కుగా ఉన్నాయని, ఈరోజు గులాబీ జెండా ఎగిరింది అంటే మా భుజాలపై ఎగిరినట్టే అని అన్నారు. 2004లో, 2009లో మోసం చేసి 2014లో మదన్‌రెడ్డిని గెలిపించుకుని వస్తే మీకు మంచి స్థానం ఇస్తామని చెప్పిన అధిష్టానం చివరకు మాట మార్చిందన్నారు. 2018లో మా నాన్న చనిపోయాక ఇండియాకు వచ్చానని గుర్తు చేశారు. 2022లో వేరే వాళ్లకు మాట ఇచ్చాం వాళ్లకు టికెట్ ఇస్తామంటున్నారు, అసలు మాట నిలుపుకొని అధిష్టానం ఇక మాటపై ఉంటాదన్న నమ్మకం కూడా మాకు మా కార్యకర్తల్లో నశించిపోయిందన్నారు. 1956 నుంచి 273 పోలింగ్ బూతుల్లో 2022 వరకు పనిచేస్తే కుటుంబానికి పార్టీ కార్యకర్తలకు గీత చెదిరిపోయిందన్నారు. అడుగు అడుగున పార్టీ మా కుటుంబానికి అన్యాయమే చేసింది తప్ప ఎలాంటి స్థానం దక్కలేదన్నారు. మాకు ఏదో పదవి కావాలి వేరే పార్టీలకు పోవాలని కాదు టిఆర్ఎస్ పార్టీ తీసుకున్న నిర్ణయం కార్యకర్తలకు జరిగే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వారికి కూడా న్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ వారు ఇక్కడికి వచ్చి ఆహ్వానించడం సంతోషకరం అన్నారు. కార్యకర్తల నిర్ణయమే మా నిర్ణయం అంటూ వారితో మాట్లాడి మా కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం తోపాటు నర్సాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుముల రాజకీయం ఎటువైపు?

- చిలిపిచేడ్ మాజీ జెడ్పిటిసి ఇంటికి మైనంపల్లి
- పెదనాన్న మదన్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చాలని కోరిన మైనంపల్లి
- నర్సాపూర్‌ను 8 పర్యాయాలుగా పాలించిన చిలుముల వంశం
- కౌడిపల్లిలో చిలిపిచేడు మాజీ జెడ్పిటిసి శేషసాయిరెడ్డి సువాసినిలతో సమావేశమైన మైనంపల్లి, కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ చిలిపిచేడ్

చిలిపిచేడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి ఇంటికి మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావుతో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థులు గాలి అనిల్ కుమార్, రాజిరెడ్డి వెళ్లి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా శేష సాయిరెడ్డి తోపాటు ఆయన తల్లి సుహాసినిలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల వేళ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులతో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో శేష సాయి రెడ్డి తోపాటు ఆయన తల్లి సుహాసినిని కాంగ్రెస్ పార్టీలో చేరాలని మైనంపల్లి కోరినట్లు తెలిసింది. ఇందుకు సానుకూలంగా చిలుముల కుటుంబం స్పందించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్పించేలా కృషి చేయాలని కోరినట్లు సమాచారం. గతంలో టీఆర్ఎస్ నుంచి చిలిపిచెడ్ మండల జెడ్పిటిసిగా పనిచేసిన శేష సాయి రెడ్డి బీఆర్ఎస్ విధి విధానాలు నచ్చక గతంలో పార్టీకి, ఆయన పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్ ఆయన పెద్ద నాన్న మదన్ రెడ్డి కి దక్కకపోవడంతో చిలుముల కుటుంబం మనస్తాపం చెంది పార్టీ మారుతున్నట్లు విస్వసనీయ సమాచారం. గతంలో నర్సాపూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టులకు కంచుకోటగా చిలుముల విఠల్ రెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు చిలుముల మదన్ రెడ్డి ఎమ్మెల్యేగా రాజకీయంగా ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్దనాన్న మదన్‌రెడ్డిని కూడా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావాలని మైనంపల్లి కోరినట్లు తెలుస్తోంది. చివరకు చిలుముల రాజకీయం హస్తం వైపా.. బీఆర్ఎస్‌లో కొనసాగుతారా..? వేచిచూడాలి మరి.

జోగిపేట పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ రూపేష్

నవతెలంగాణ జోగిపేట



జోగిపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ రూపేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సిఐ నాగరాజు, ఎస్సై అరుణ్ కుమార్‌లకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని బైండోవర్ కేసుల నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ రేట్ తగ్గించాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పోలీసులకు సూచించారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించారు.

మందు బాబులకు దొరకని మద్యం

లక్షల్లో మద్యం అమ్మకాలు
నవతెలంగాణ-జగదేవపూర్






మండల కేంద్రంలో మొత్తం మూడు మద్యం దూకణాలు కొనసాగుతున్నాయి. సోమవారం దసరా పండుగ కావడంతో మద్యం దుకాణాల వద్ద మద్యం ప్రియులు సుమారు గంట పాటు వరుసలో నిలబడి మద్యం కొనుగోలు చేశారు. మంగళవారం 10 గంటల తరువాత కూడా మద్యం దుకాణాలు తేరుచుకోలేదు. తీరా ఆరాతీస్తే మద్యం దుకాణాల్లో మద్యం లేదు. మద్యం ప్రియులు మాత్రం దసరా రోజు లాగానే మళ్ళీ వరుసగా మద్యం దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. ఒక దుకాణంలో ఓసి, బ్లాక్ డాగ్ కోటర్లు తప్ప వేరే మద్యం అందుబాటులో లేకపోవడంతో మద్యం ప్రియులు పెదవి విరిచారు. 3 మద్యం దుకాణాల్లో సుమారు 20 లక్షల వరకు మద్యం అమ్మకాలు జరిగాయి. కొండపోచమ్మ దుకాణంలో కూడా సుమారు 12 లక్షల వరకు అమ్మకాలు జరిగాయి. మండల వ్యాప్తంగా 32 లక్షల వరకు మద్యం అమ్మకాలు దసరా రోజు జరిగాయి. అదే విధంగా మంగళవారం కూడా ఇందులో సగం అమ్మకాలు జరిగుంటాయని మద్యం ప్రియులను బట్టి చెప్పవచ్చు. ఏది ఏమైనా మద్యం అమ్మకాలలో జగదేవపూర్ ముందంజలో ఉందని చెప్పవచ్చు.

గంట గంటకు మారుతున్న రాజకీయాలు

జహీరాబాద్‌లో అభ్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తున్న వైనం
నవతెలంగాణ జహీరాబాద్





జహీరాబాద్ రాజకీయాల్లో గంట గంటకు చేసుకుంటున్నా మార్పులతో అభ్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. నియోజకవర్గంలోని కోహిర్ జహీరాబాద్ ఝరాసంగం నాల్కల్ మొగుడంపల్లి మండలాలకు చెందిన వివిధ పార్టీల్లోని నాయకులు కార్యకర్తలు రోజుకో రకంగా పార్టీలు మారడంతో అభ్యర్థులకు ఏమి చేయాలో తోచని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ప్రచార పర్వాన్ని ప్రారంభించిన కాంగ్రెస్, అధికార పార్టీ అభ్యర్థులు ఒక మండలంలో ప్రచారం నిర్వహిస్తుంటే మరో మండలానికి చెందిన కార్యకర్తలు నాయకులు రాత్రికి రాత్రి పార్టీలు మారడంతో తమ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలా? ప్రచారం నిర్వహించాలా అని తలబాదుకుంటున్నారు. ఈ సమస్య అధికార పార్టీలో ప్రతిపక్ష పార్టీలో కొనసాగుతోంది. ఇప్పటికే జహీరాబాద్ నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థిగా గతంలో బిజెపి నుంచి పోటీ చేసిన జంగం గోపి టికెట్ను ఖరారు చేసుకోగా ఆయన కూడా ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో వార్డులలో పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు సన్నద్ధమవుతున్నారు. బిజెపికి సంబంధించిన అభ్యర్థులను ప్రకటించకపోయినప్పటికీ ఆ పార్టీ నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలలో రోజురోజుకు వలసలు పోతున్నారు. జంపు జిలానీలతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు తలనొప్పిగా మారింది పలువురు పేర్కొంటున్నారు. కొంతమంది నాయకులు అయితే ఉదయం ఒక పార్టీలో సాయంత్రం మరో పార్టీలో చేరడం నియోజకవర్గంలోనే చర్చనీయాంశంగా మారింది. గతంలో జహీరాబాద్ నియోజకవర్గంలో జంపు జిలానీల సమస్య ఈ స్థాయిలో ఉండేది కాదని ఈసారి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీలు మారడం చర్చనీయాంశంగా మారుతుంది. ఆయా పార్టీలకు చెందిన ప్రముఖులు ఏ పార్టీవారు వారి సిద్ధాంతాలు ఏంటి? తమ పార్టీలో ఉండగలుగుతారా అన్న కనీసం ఆలోచన లేకుండా వచ్చిన ప్రతి ఒక్కరికీ కండువా కప్పి స్వాగతం పలకడంతోనే ఈ సమస్య వస్తుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. మరి జంపు జిలానీల సమస్య ఏ స్థాయికి వెళుతుందో ఎక్కడ ఆగుతుందో వేచి చూడాల్సిందే మరి.

పట్నం మాణిక్యంకు సముచిత స్థానం కల్పిస్తాం

మంత్రి హరీష్‌రావు
నవతెలంగాణ-సంగారెడ్డి



పట్నం మాణిక్యంకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హరీష్ రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామం పట్న మాణిక్యం నివాసానికి మంత్రి హరీష్‌రావు వెళ్లి గంటసేపు చర్చించారు. చింతా ప్రభాకర్ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ ఆదేశానికి కట్టుబడి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని మాణిక్యం భరోసా ఇచ్చారన్న మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈసారి సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, చింతా ప్రభాకర్ గెలుపు ఖాయమని అన్నారు. పట్నం మాణిక్యంను ఆయన అనుచరులను కాపాడుకుంటామని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఒకవైపు.. తెలంగాణ ఉద్యమ కారులపై తుపాకీ పట్టిన వ్యక్తులు మరో వైపు అని అన్నారు. ఓటుకు నోటు - నోటుకు సీటు అనే వాళ్లు తెలంగాణను ఎలా అభివృధి చేస్తారని అన్నారు. తెలంగాణ పాల పిట్ట సీఎం కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రం కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షం అని అన్నారు. ఇక్కడ పథకాలు అక్కడ ఉన్నాయా? మతం.. మంటలు.. కాంగ్రెస్ చరిత్ర అని అన్నారు. దేశంలో కరెంటు కోతలు ఉంటే మనం నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని అన్నారు. ధరణి వద్దు అంటే పటేల్ పట్వారీ వ్యవస్థ తెస్తారా అని ప్రశ్నించారు. ధరణిలో లోపాలుంటే సరి చేస్తామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయడం కాదు .. కాంగ్రెస్, బిజెపిలను ప్రజలే బంగాళాఖాతంలో వేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్, ఐ సి మోహన్, కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు రాజేందర్, ప్రేమానందం, పట్నం రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఓటేస్తే ఊరూరుకి మద్యం దుకాణం

- నిరుద్యోగుల శాపంగా మారిన బీఆర్ఎస్
- తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రి చేస్తాం



నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో బీసీ లకు అన్యాయం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముత్యంపేట, సూరంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలో గ్రామప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఉద్యోగాల నియామకాల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయన్నారు. మొన్నటికి మొన్న జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పోస్టులలో బీసీలకు ఎంతగానో మోసం జరిగిందన్నారు. లింగరాజు పల్లిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా రాలేదన్నారు. బీసీ బంధు, దళిత బంధు, మైనార్టీ బంధు అంటూ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. అనంతరం సర్పంచ్ శ్వేతా కనకరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి పలువురు బీజేపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ నైజం పాలనను ప్రారద్రోలాలనే సంకల్పంతో బీజేపీలో చేరమన్నారు.బీజేపీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు

నవతెలంగాణ - నిజాంపేట



మండల కేంద్రంలోని చెక్పోస్టుల వద్ద తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేలకు మించి ఎవరైనా నగదును తీసుకొని వెళ్ళినట్లయితే స్వాధీనం చేసుకుంటామన్నారు. నగదును ఎవరైనా తీసుకుని వెళ్లినప్పుడు సరైన పత్రాలు చూపాలని చూపని ఎడల నగదు స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ విజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
బుధవారం | 25 అక్టోబర్ 2023 | www.navatelangana.com

మద్యం దుకాణం ముందు..రోడ్డుపై బారులు తీరిన వాహనాలు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పోలీసులు



నవతెలంగాణ-పుల్కల్

ఈ నెల 23న విజయదశమి పండుగ ఉండడంతో మద్యంప్రియులు తమ వాహనాలను మద్యం దుకాణాల ముందు రోడ్లపై భారీగా నిలపడంతో అటుఇటు పలు గ్రామాలకు పోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉన్న మద్యం దుకాణం ముందు ఇంత జరిగినా పోలీసులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణం యజమాన్యం వద్ద పండుగ మామూళ్లు తీసుకున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనేమో నడి రోడ్లపై వాహనాలు నిలిపిన పట్టించుకోకపోవడం దురదృష్టకరమని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రంజోల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని నేలకల్ పట్టణంలోని శాంతినగర్ రంజాన్ వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళ వారం జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాంజోల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కన్నం రాములు అనుచరులు 40 మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో న్యాల్కల్ మండల నాయకులు భాస్కర్ రెడ్డి జహీరాబాద్ నాయకుల శుక్లవర్ధన్ రెడ్డి, అనంత నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం ఎవరిదైనా కార్మికుల బలి తప్పదా?

- లాభాలపై యావతో భద్రతను గాలికి వదిలేసిన పరిశ్రమలు
- సంఘటనలు పునరావృతమవుతున్నా ఇంకెప్పుడు మబ్బువీడుతారని ప్రశ్న







నవతెలంగాణ-జిన్నారం

రెక్కాడితేగాని డొక్కాడని పేద కష్టజీవులు. రోజంతా చెమటోడ్చి కష్టపడితేగానీ ఐదు వేళ్లు నోట్లోకి వెళ్లి ముద్ద దిగని దయనీయమైన స్థితి మాది. కష్టం నమ్ముకొని ప్రాంతంగాని ప్రాంతం నుంచి వచ్చి రోజంతా కష్టపడి పని చేస్తేగానీ పూట గడవని అనేక కార్మిక కుటుంబాలకు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు చందంగా పరిణమిస్తే మా బతుకు చిత్రం మాటేమిటంటూ సూటిగా ప్రశ్నిస్తోంది జిన్నారం మండలం కార్మిక లోకం. కష్టాలతో పేద కుటుంబంలో పుట్టిన తాము నీతి నిజాయితీతో రెక్కల కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తున్న పరిశ్రమల తీరు చూస్తుంటే మా ప్రాణాలు గాలిలో ఎప్పుడు కలిసి పోతాయో మాకే తెలియకుండా క్షణం క్షణం భయం భయం అన్న దయనీయమైన పరిస్థితి దాపురించిందంటూ పలు కార్మిక కుటుంబాలు భావుర్మంటున్నాయి. బొంతపల్లి పారిశ్రామిక వాడలోని నిన్నటి గ్రానివెల్స్ పరిశ్రమ ఉదాంతమైన, అంతకుముందు బొల్లారం పారిశ్రామిక వాడలోని అమర లాబ్స్ ఉదంతమైన గడచిన కొన్ని సంవత్సరాలుగా వివిధ పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల తీరును గమనిస్తే భయంకరమైన భయానక పరిస్థితులలో పని చేస్తున్నామా అనే భావనను తలుచుకుంటే ప్రతిరోజు బతుకుతున్నామనే బీతావాహ పరిస్థితి తమ గుండెలను తీవ్రంగా దహించి వేస్తోందంటున్నారు. మొన్నటికి మొన్న బొల్లారం అమర ల్యాబ్స్లో కొందరి కార్మికుల నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతే ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించినంతమాత్రాన సదరు కుటుంబాలకు పెద్ద దిక్కును ఎవరు తెచ్చిస్తారనే సదరు కుటుంబాల సూటి ప్రశ్నలకు సమాధానాలు సంబంధిత పరిశ్రమ చూపెడుతుందా? పరిశ్రమలు సక్రమంగా అన్ని జాగ్రత్తలతో పని చేసేలా చూసే అధికార వ్యవస్థ సమాధానమిస్తోందా? ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం, కాలుష్య నియంత్రణ మండలి విభాగం, అగ్నిమాపక శాఖ విభాగం ఇతరత్రా సంబంధిత అధికార యంత్రాంగం పేర్లు ఏవైనా మా కుటుంబ పెద్దదిక్కుల ప్రాణాలు ఎవరు తెచ్చిస్తారని దయనీయంగా రోదిస్తూ అమాయకంగా సంధిస్తున్న వారి ప్రశ్నలకు జవాబులు ఎక్కడ? అన్న అంశాలకు సదరు పరిశ్రమలు తూతూ మంత్రపు చర్యలతో చేతులు దులుపు కోవడమే సమాధానమా అన్నది ఆలోచించాల్సిందే.



భద్రతా చర్యల మాటేమిటి?

ఉమ్మడి జిన్నారం మండలంలోని కాజిపల్లి బొల్లారం గడ్డపోతారం, బొంతపల్లి మంబాపూర్ గుమ్మడిదల కానుకుంట అన్నారం చెట్ల పోతారం కిష్టయ్య పల్లి, జిన్నారం ఇలాంటి ప్రాంతాలు పారిశ్రామికంగా రసాయన పరిశ్రమల తోడు వివిధ పరిశ్రమలతో విస్తరించాయి. ఈ నేపథ్యంలో కార్మికులోకం తమ బతుకు పోరాట చిత్రంలో భాగంగా సదురు పరిశ్రమలను రెక్కల కష్టాన్ని నమ్ముకుని ఆశ్రయిస్తే వారి నూరేళ్ల ఆయుష్షు కాస్త కొలమానం కొలబద్ద లేకుండా మధ్యలోనే హరీ మంటుంటే భద్రతా చర్యలపై పటిష్టమైన నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన సంబంధిత వర్గాలు ఏం చేస్తున్నాయి అంటూ కార్మిక లోకం సంధిస్తున్న అంశాలకు జవాబు లేని ప్రశ్నలు ఎన్నెన్నో? ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం ఇంత జరుగుతున్న ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ బాధిత కుటుంబాలెన్నో కన్నీటి పర్యంతమవుతున్నాయి.

పరిశ్రమల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి

దాదాపు సంవత్సరం కాలంగా వివిధ పారిశ్రామిక వాడలో జరిగిన ప్రమాదాల తీరుతెన్నులను పరిశీలిస్తే పరిశ్రమల నిర్లక్ష్యం, సంబంధిత అధికార వర్గాల ఉదాసీనత కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందంటూ ఉమ్మడి కార్మికులోకం కోడై కూస్తోంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలో ప్రమాదాలు నాలుగు సార్లు జరగగా నలుగురు ప్రాణాలు కోల్పోతే, దాదాపు పదిహేను మంది క్షతగాత్రులు అయ్యారు. అలాగే బొల్లారం పారిశ్రామిక వాడలో పదిసార్లు ప్రమాదాలు జరిగితే 6 మంది మృత్యువాత పడగా దాదాపుగా 36 మంది క్షతగాత్రులయ్యారని నివేదికలు చెబుతున్నాయి. తాజాగా అమరా ల్యాబ్స్లో జరిగిన సంఘటనలో ఒకరు మృత్యువాత పడగా 9 మంది భయానక పరిస్థితుల్లో గాయపడిన ఉదంతం విధితమే. ఇలా గణాంకాలు చెబుతూ పోతుంటే పటాన్ చెరువు నియోజకవర్గమే కాకుండా పారిశ్రామిక ప్రాంతాలుగా విస్తరించిన ప్రతి పారిశ్రామిక వాడలో ఇలాంటి వ్యవహారమే, పరిశ్రమల నిర్లక్ష్య వైఖరి, సంబంధిత అధికార వర్గాల ఉదాసీన వ్యవహారాలే నిత్య కృత్యంగా దర్శనమిస్తాయంటూ పలువురు కార్మిక కుటుంబాలు బావురుమంటున్నాయి.

కార్మికులకు బాసటగా సీఐటీయూ

ఇటీవల బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో అమర ల్యాబ్స్ కంపెనీలో ప్రమాదం జరగగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్రెడ్డి, ఎస్.ఎం.ఆర్ అధినేత నీలం మధు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె రాజయ్య ఆధ్వర్యంలో పరిశ్రమను సందర్శించి కార్మికులకు బాసటగా నిలిచారు. కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, కేజీఆర్ కృష్ణారెడ్డి, ఇతర నాయక బృందాలు కార్మిక కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చి నష్టపరిహారాన్ని ఇప్పించారు.

అధికారులు మా ప్రాణాల కోసం ఆలోచించండి

రోజు పని చేసుకునే తమకు కాలుష్య నియంత్రణ మండలి విభాగమని, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగమని, లేబర్ డిపార్మెంట్ అని, రెవెన్యూ విభాగమని, పరిశ్రమల ప్రత్యేక విభాగమని అంతకుమించి ఆయా పరిశ్రమలు తమకు తాముగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏ విషయాలు తమకు తెలియకపోయినా అధికారులు మా ప్రాణాల కోసం దినదిన గండం నూరేళ్ల చందంగా మారిన పరిస్థితుల నుండి తమను రక్షించండి... మహా ప్రభువు అంటూ పలు కార్మిక కుటుంబాలు దీనంగా వేడుకుంటున్నాయి. తాజాగా బొంతపల్లి గ్రాన్యువల్స్ పరిశ్రమలలో జరిగిన సంఘటతో అయినా మేల్కొండి అధికారులు మా బతుకు చిత్రం కాస్త సాఫీగా సాగేటట్టు చూడండి అంటూ దీనంగా అందిస్తున్నారు పలువురు కార్మికులు.

26న రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్

జిల్లా ఎస్పీ సీహెచ్ రూపేష్



నవతెలంగాణ సంగారెడ్డి

పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 26న సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'రక్తదాన శిభిరం', 'ఓపెన్ హౌస్' కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ సిహెచ్. రూపేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరుల త్యాగలను గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 26న నాడు ఉదయం 9 గంటలకు పోలీసు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం, 11 గంటలకు సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్‌లో వివిధ పాఠశాలకు చెందిన విధ్యార్థిని, విధ్యార్ధులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి పట్టణ ప్రజలు, ఔత్సాహిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సొంత గూటికి చేరిన ప్రముఖ న్యాయవాది



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన న్యాయవాది బెంజిమెన్ రాజు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. న్యాల్కల్ మండల జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, మచేందర్, నసీర్, రమేష్, విల్సన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి సొంత గూటికి చేరుకున్నారు. న్యాయవాది తోపాటు తమ్ముడు చంటి కూడా చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ ,న్యాల్కల్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ తొలగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కోర్టు ఎదురుగా రైతన్నకు విజ్ఞప్తి మనమందరం ఓటేద్దాం ఉన్న ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి గులాబీ టవల్ వేసుకున్న ఫొటోపై నవ తెలంగాణలో వార్త ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి ఫ్లెక్సీని తొలగించారు. ఫ్లెక్సీ తొలగించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

స్పందన






ఎన్నికల సంఘం ఫ్లెక్సీలో గులాబీ టవల్..
నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రాన్యూల్స్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలి

- మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షలు చెల్లించాలి
- గాయపడ్డ కార్మికులకు వైద్యం అందించాలి
- ప్రమాద విషయాలను దాస్తున్న యాజమాన్యం
- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఉత్తరప్రదేశ్ కార్మికులు పరిశ్రమ వద్ద నిరసన
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మద్దతు









నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలోని గ్రాన్యూల్స్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి కార్మికుడు మరణించడం జరిగింది. సమాచారం అందుకున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమలో ఖాళీన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం యాజమాన్యంతో మాట్లాడారు. వివరాలు సేకరించారు. అనంతరం గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కే రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం ఘటనను దాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు నిజాలు చెప్పడం లేదన్నారు, వెంటనే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని జరిగిన ఘటన ప్రజలకు వివరించాలని కోరారు. యాజమాన్యం ఘటన ప్రాంతానికి ఎవర్ని వెళ్లకుండా అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాయితీగా ఉన్నప్పుడు ఎందుకు సందర్శించనియ్యలేదని ప్రశ్నించారు, నాయకులను, పత్రికా విలేకరులను ఘటన స్థలానికి అనుమతి ఇవ్వకపోవడం అంటేనే అనేక అనుమానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంకా ఎంతమంది కార్మికులు గాయపడ్డారో తెలియడం లేదని ప్రశ్నించారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అంత్యక్రియలకు రూ.రెండు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు కార్పొరేట్ ఆసుపత్రిలో మంచి వైద్యం అందించాలన్నారు. ఖర్చులను యాజమాన్యమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులు డ్యూటీకి వచ్చే వరకు ప్రతినెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో ప్రమాదం జరగడానికి అనుభవం లేని కార్మికులతో పని చేయించడమేనని, ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో యజమాని పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మిక కుటుంబానికి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పరిశ్రమలో ఈఎస్ఐ, పీఎఫ్, క్యాంటీన్, ప్రమాద బీమా, సెలవులు, బోనస్ తదితర చట్టాలను ఏది అమలు చేయడం లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. మృతుని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కార్మికుడి మృతి

గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని గ్రాన్యూల్స్ పరిశ్రమంలో సోమవారం అర్ధరాత్రి సుమారు 1.30 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదం చోటు చేసుకుందని, దీంతో కార్మికుడు మృతి చెందారని ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. గ్రాన్యూల్స్ పరిశ్రమలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సత్యేంద్ర సింగ్(30) తండ్రి గంగారం ఝాన్సీ జిల్లాలోని పాండోరి గ్రామవాసి సుమారు ఆరు సంవత్సరాల నుండి పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సోమవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం చోటు చేసుకుందని, ఈ ప్రమాదంలో సత్యేంద్ర సింగ్ ఎగిసిపడిన మంటల పొగను పీల్చుకుని స్పృహ తప్పి పడిపోయాడని తెలిపారు. వెంటనే సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం అక్కడినుండి హైదరాబాద్లోని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

అంబరాన్నంటిన దసరా వేడుకలు















నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దసరా వేడుకలు అంబరాలుంటాయి. సోమవారం అంబేద్కర్ స్టేడియంలో ఆర్యవైశ్య సంఘం, భవాని యూత్ బెస్త సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. రామందిర్ నుండి సీతారాముల రథయాత్ర సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి నేతృత్వంలో ఊరేగింపుగా సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం కు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో నా చేతులు కట్టేసినట్లు అయిందని తెలిపారు. పదవి ఉంటే హెూదా పెరుగుతుంది కానీ మీతోనే ఉంటే నాకు ఆనందం ఉంటుందని అన్నారు. ఈసారి కూడా నాకు ఆశీర్వదించాలని కోరారు. సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి అని అన్నారు. నాకు ఎవరు లేరు పోటీ కి అని అన్నారు. మీ ప్రేమ ఆశీర్వాదం ఉంటే వచ్చే 10 ఏళ్లలో తెలంగాణ సీఎం అవుతానని తెలిపారు. అనంతరం జ్యోతిష్య విద్యాపీట్ డా. మహేశ్వర సిద్ధాంతి జమ్మి చెట్టు పూజ నిర్వహించి పాలపిట్టలు ఎగురవేశారు. భారీ ఎత్తున బాణాసంచా కార్యక్రమం నిర్వహించారు. రావణాసుని దానం నిర్వహించారు. ఆకాశంలో తారాజువ్వలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తూపాజి అనంత కిషన్, మిఠాయి నారాయణ, గంగా నర్సరీ అధినేత ఐసి మోహన్, పుల్లారి ప్రకాష్, కూన సంతోష్ , సుధాకర్ భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

మంత్రికి దసరా శుభాకాంక్షలు



నవతెలంగాణ జోగిపేట

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర టిఎస్టిపిసి చైర్మన్ మఠం బిక్షపతి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలంలో విజయదశమి వేడుకలు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధల నడుమ ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన జిన్నారం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వాహన పూజలు, పనిముట్ల పూజలు, సెమీ పూజ లాంటి కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకొని విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ముంగిళ్లలో ఆడపడుచులు అందంగా రంగవల్లులను తీర్చిదిద్దడం, ఇంటిని ముస్తాబుగా అలంకరించడం, అందరూ కొత్త బట్టలు ధరించడం, సామూహికంగా జంబికి వెళ్లడం, ఆడపడుచులు ఉయ్యాల జంపాల పాటలతో బతుకమ్మ ఆటలు నిర్వహించడం, ప్రతి గ్రామంలో ఆయా దేవాలయాల వద్ద పూజలు పునస్కారాలతో సందడి వాతావరణం, ఆలయాలను దర్శించుకోవడం లాంటి అంశాలు దసరా రోజున ప్రత్యేకంగా కనిపించాయి. జంబికి వెళ్లిన నేపథ్యంలో పాలపిట్టను దర్శించుకోవడం సాంప్రదాయబద్ధంగా ఆనవాయితీగా నిర్వహించారు. దసరా సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమాలను ఆయా గ్రామాల్లో చేపట్టారు. విజయదశమి సందర్భంగా ప్రజలకు పటాన్చెరు ఎమ్మెల్యే జీఎంఆర్, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిన్నారం సర్పంచ్ అంతి రెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీ కొర బోయినలావణ్య నరేష్ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బిజెపి నేతలు ప్రతాపరెడ్డి నర్సింగ్ రావు రాజిరెడ్డి, శ్రీకాంత్, ఎస్ ఎం ఆర్ ప్రతినిధులు సుంకర మహేష్, నారా బోయిన శ్రీనివాస్, ఎంపీటీసీలు జానా బాయ్, ఆకుల భార్గవ్, బత్తుల సంతోషి మహేష్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు పులిగిల్ల ప్రకాశం చారి, సత్యనారాయణ, శెట్టి శివరాజ్, జనార్దన్, సరిత సురేందర్ గౌడ్, ఆంజనేయులు, ఖదీర్, దాసరి శ్రీకాంత్ రెడ్డి, సుశాంతి నవనీత రెడ్డి, వెంకటయ్య, ప్రశాంతి నరేందర్, రేఖా కృష్ణ , రమ, ఎంపీటీసీలు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, వివిధ సంఘాలు సంస్థల ప్రతినిధులు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే కాలమంతా అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ పుల్కల్

ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. కులమతాలకతీతంగా పార్టీలకతీతంగా మహిళలు పురుషులు అందరూ కలిసి డప్పు వాయిద్యాలతో భారీ ఎత్తున బాణా సంచాలు కాలుస్తూ ఊరి పొలిమేరలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి ఆకులను గ్రామాలలో ఉన్న పలు రకాల దేవాలయాల వద్ద అంచి పూజలు చేశారు.అనంతరం ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ రోజు ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు.



నవ తెలంగాణ - అమీన్‌పూర్

దసరా పండుగను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడ గుట్ట పైన దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం బీరంగూడ గుట్ట పైన గల శివాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన భారీ వేదికపై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.. ప్రముఖ గాయని మధుప్రియచే నిర్వహించిన పలు కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, జియంఆర్ సహాయ సహకారాలతో నాలుగు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజల సహాయ సహకారాలతో మరింత ముందుకు వెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
బుధవారం | 25 అక్టోబరు 2023 | www.navatelangana.com

మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన వైస్ ఎంపీపీ




నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రంలో చాముండేశ్వరి కమ్యూనికేషన్ మీసేవను సోమవారం మండల వైస్ ఎంపీపీ విశ్వంరస్వామి స్థానిక సర్పంచి లక్ష్మీ దుర్గా రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డిలు ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటైన చిలిపిచేడు మండలానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి రెండు మీసేవ కేంద్రాలను మంజూరు చేయించారన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో మీసేవ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం మండలానికి రెండు మీసేవ కేంద్రాలు రావడంతో ఎలాంటి ఇబ్బందులు రైతులకు, ప్రజలకు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో చాముండేశ్వరి కమ్యూనికేషన్ యజమాని గోపాల్, చిట్కుల్ సర్పంచ్ గోపాల్ రెడ్డి మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనావాసానికి దగ్గరలో వైన్ షాప్, ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ఒక వైన్స్ సమయానికి ముందు ఉదయం 9 గంటల నుంచి పర్మిట్ రూం ద్వారా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. అది తెలిసి ఉదయం నుంచే మందు కోసం క్యూలు కట్టి మరీ కొని, మందు బాబులు మత్తులో మునిగి తేలుతున్నారు. పర్మిట్ రూం సౌకర్యం కూడా ఉండడంతో మత్తు ఎక్కిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ మూత్ర విసర్జన చేయడంతో సమీపంలో ఉన్న ఇళ్ల యాజమానుల బాధలు వర్ణనాతీతం. ఇక సాయంకాలం చీకటి పడిన తరువాత వీరి అల్లర్లు ఎక్కువై పోతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. నార్సింగి నుంచి మీర్జాపల్లి పోయే దారి లో వైన్ షాప్ ఉండడం, మందు బాబులు ఇష్టా రీతిన వాహనాలు నిలపడం, ఆ దారి వెంట వచ్చి పోయే వారి ఇక్కట్లు పడడం రోజు వారి చర్యగా మారి పోయింది. ఒక్కోసారి గొడవలు పడుతూ రోడ్డు పైకి రావడంతో దారి వెంట ప్రయాణిస్తున్న వారికి ఇక్కడి పరిస్థితి తల నొప్పిగా మారిపోయింది. సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీస్ సిబ్బంది వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి
- జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-మెదక్

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీ ఆదేశానుసారం మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియం ద్యాన్ చంద్ చౌరస్తా నుంచి పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాంధీనగర్, సుభాష్ నగర్, దాయర, ఫతేనగర్, పెద్ద బజార్, మజీద్ నవపేట్, ఓల్డ్ బస్టాండ్, శాంతినగర్, నర్సిఖేడ్ వీధులతో పాటు మెదక్ రూరల్ పిఎస్ పరిధిలోని రాజ్ పల్లి గ్రామంలో కవాతు నిర్వహించారు. అనంతరం పారామీటర్ దళాలకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా అల్లర్లు జరగకుండా ప్రజలంతా సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లెన్స్ ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు. ఇందులో నార్మల్ పోలింగ్ కేంద్రాలు ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామం, జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కలిసిమెలిసి సామరస్యంగా ఉండాలన్నారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ఫణింద్ర, మెదక్ పట్టణ సీఐ వెంకటే, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, మెదక్ పట్టణ ఎస్ఐ పోచయ్య, పారా మిలిటరీ బలగాలు, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి, ఎంపీలకు దసరా శుభాకాంక్షలు నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మంత్రి హరీశ్‌రావు, జెడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలతోపాట ప్రముఖ నాయకులకు మనోహరాబాద్ మండల నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, గౌతాజీ గూడ గ్రామ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం పంచమి రేణుక కుమార్‌ల ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డిలను వారి వారి నివాసాలలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రంగయ్యపల్లి సర్పంచ్ నాగభూషణం, నాయకులు పంజాభిక్షపతి, కలాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, చెట్ల గౌరవం సర్పంచ్ నరసయ్య, మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, ముస్తఫా, చంద్రయ్య తదితరులున్నారు.

ఎమ్మెల్సీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శేరి సుభాష్ రెడ్డి స్వగ్రామమైన హవేలీ ఘనపూర్ మండలం కుచన్ పల్లిలోని ఎమ్మెల్సీ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు. గత కొంత కాలంగా మెదక్ ఎమ్మెల్యే సీటు కోసం ఎమ్మెల్సీ వర్గం, ఎమ్మెల్యే వర్గం తీవ్ర పోటీ పడి వారిద్దరి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనే విధంగా మండలంలో రాజకీయాలు ఉండేవి. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నేతలిద్దరు కలవడంతో మండలంలో రాజకీయ సమీకరణలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హవేలీ ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, మెదక్ పీఏసీఎస్ చైర్మెన్ హనుమంత్ రెడ్డి, హవేలిఘనపూర్, మెదక్ మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంజాగౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, నాయకులు గోపాల్ రావు, శేఖర్ రెడ్డి, బయన్న, రేఖమయ్య తదితరులు ఉన్నారు.


తండ్రి జ్ఞాపకార్థం వైకుంఠ రథం బహుకరణ



నవతెలంగాణ-కౌడిపల్లి

మహమ్మద్ నగర్ సర్పంచ్ దివ్య మైపాల్ రెడ్డి తన తండ్రి కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం రూ.3 లక్షలతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని పంచాయతీకి అందజేశారు. మంగళవారం కిషన్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా గ్రామస్తులకు తన వంతు సహాయంగా వైకుంఠరథాన్ని అందజేస్తున్నట్లు మహిపాల్ రెడ్డి తెలిపారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైనా మరణిస్తే తన వంతు సహాయంగా మృతుల కుటుంబానికి రూ. 5 వేలు అందజేస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. వ్యవసాయంలో ఎంతో కష్టపడి టమాటా సాగు చేస్తూ రూ. 3 కోట్లు లబ్ధి పొందిన టమాటా రైతు మహిపాల్ రెడ్డి అని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు పొందిన వ్యక్తిగా కాకుండా గ్రామానికి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత, మధుసూదన్ రెడ్డి, రామా గౌడ్, జనార్ధన్ రెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడమే వైఎస్ఆర్ టీపీ లక్ష్యం



నవ తెలంగాణ-టేక్మాల్

బీఆర్ఎస్‌ను ఓడించాడమే వైఎస్ఆర్ టీపీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి. సంజీవ్ రావ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 10 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ ప్రజలకు ఎం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అందోల్‌లో రోడ్లు అధ్వానంగా మారినా స్థానిక ఎమ్మెల్యే ఎందుకు మరమ్మతులు చేపట్టడం లేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి అందోల్ బరిలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి.నరేష్, రాష్ట్ర నాయకులు శివన్న, మండల అధ్యక్షులు యేసేపు తదితరులు పాల్గొన్నారు.

మూడు కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తార విష్ణువర్ధన్ రెడ్డి మూడు కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అందుబాటులో ఉంటానని తోచిన సహాయం చేస్తానన్నారు . మండలంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొంటానన్నారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాగరాజు, మొగులయ్య, నరేందర్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికను పీడకలగా మర్చిపోవాలి

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

ప్రజలందరూ మునిగిపోయే పడవ ఎక్కొద్దని, ఒడ్డుకు చేర్చే పడవని ఎక్కాలని, మొన్న జరిగిన ఉప ఎన్నిక ఓ పీడ కలగా మర్చిపోవాలని ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి ఎంపీ ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చనరిన మాజీ సర్పంచ్, సీనియర్ జర్నలిస్ట్, నాయిని రాజగోపాల్‌తో పాటు సుమారు 500 మంది ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే నార్సింగి మండలం వల్లూరు గ్రామం నుంచి ఎంపీపీ చిందం సబిత ఆధ్వర్యంలో సుమారు 50 మంది బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆశీర్వదిస్తే రెండుసార్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా, తాను ఎంపీ అయ్యానని, అందులో ఎక్కువ మెజారిటీ ఇచ్చింది దుబ్బాక నియోజకవర్గమన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే రైతులకు ఎడ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, గెలిస్తే కేంద్రం నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచిన ఎమ్మెల్యే ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదన్నారు. జరిగిన ఉప ఎన్నిక ఓ కలలాగా మర్చిపోవాలని, బీజేపీకి క్యాడర్ లేదు, లీడర్ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో కతమైందని, ఇచ్చిన హామీలు పథకాలు మాయం అయిపోయాయని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనన్నారు. రాష్ట్రంలో రాబోయే పాలన కేసీఆర్‌దేనన్నారు. మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్ మాట్లాడుతూ బీజేపీలో తనకు అవమానం జరిగిందని, అందుకే పార్టీ మారానన్నారు. పనిచేసిన కార్యకర్తకు విలువ ఇవ్వని రఘునందన్ రావుకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, ఎర్ర యాదగిరి, నారాయణరెడ్డి, నార్సింగ్ ఎంపీపీ చిందం సబిత, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మైలారం బాబు, నాయకులు రాజేష్, వివిధ గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



దుబ్బాకకు టైంపాస్ ఎమ్మెల్యే దొరికారు

నవతెలంగాణ-నార్సింగి

దుబ్బాకకు టైం పాస్ ఎమ్మెల్యే దొరికాడని, ఢిల్లీ నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. నార్సింగి ఎంపిపి చిందం సబిత రవీందర్ అధ్యక్షతన చేగుంటలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ సమక్షంలో నార్సింగి మండలం వల్లూరు, వల్లభాపూర్ గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి యాభై మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బీజేపీకి క్యాడర్ లేదని, లీడర్ లేడన్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ప్రజల కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, వల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ వాహేద్, అంచనూరీ రాజేష్, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు




నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో సోమవారం ప్రజలు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి, ధర్మరాజు పల్లి గ్రామాలలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజుల ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించారు. చెడుపై మంచి విజయం సాధించడం సూచికగా దసరా పండుగను చేసుకుంటారని, ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని వారు సూచించారు. అనంతరం సాయంత్రం గ్రామంలోని దేవాలయం వద్ద జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. ఒకరికొకరు ఆ లింగనం చేసుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏంజాల విఠల్‌రెడ్డి, బాగారెడ్డి, లక్ష్మారెడ్డి, భాష బోయిన నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రామయ్య పల్లి గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో రావణాసుర దహన కాండ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మనోహరాబాద్ మండలంలోని కాలాకల్ గ్రామంలోని బంగారమ్మ దేవాలయంతో పాటు మనోహరాబాద్‌లో భక్తులు దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాత మాలదారులు, భక్తులు ప్రతినిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ప్రతిరోజు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం మంగళవారం మనోహరాబాద్ లోని దుర్గామాత విగ్రహాన్ని అత్యంత భక్తి శ్రద్ధల మధ్య చిన్నారుల కోలాటాలు, భక్తుల భజనల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలదారులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించుకునే పండుగే విజయదశమి. నవరాత్రులు దుర్గ మాతను పూజిస్తూ, మహిళలు బతుకమ్మ ఆడుతూ గౌరమ్మ ను పూజిస్తూ గడుపుతారు. పదవ రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు, పాల పిట్ట దర్శనం, జమ్మి చెట్టును పూజించి జమ్మిని తేవడం, అనంతరం జమ్మి ఆకులను ఇస్తూ పెద్దలకు పాదాభివందనాలు చేస్తూ చిన్న వారికి అలయ్ బలయ్ చేస్తూ సంతోషంగా గడుపుతారు. మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా దసరా పండుగ చేసుకున్నారు. పట్టణ కేంద్రం లోని రెడ్డి సంఘంలో సంఘం అధ్యక్షుడు ఎన్నం రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ పార్టీ పట్టణ అధ్యక్షుడు తమ్మారెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘం సభ్యులు, జెడ్పీటీసీల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళ మధ్య జమ్మి పూజా, పాల పిట్ట దర్శనం కొరకు బయలుదేరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.




శేరిపల్లిలో దుర్గామాత విగ్రహం నిమజ్జనం

మండలంలోని శేరిపల్లి గ్రామంలో దుర్గామాతను ప్రతిష్ఠించి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. నవరాత్రులు ముగియడంతో మంగళవారం గ్రామంలోని గుండు చెరువులో దేవి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిపల్లి దుర్గామాత కమిటీ సభ్యులు నేరళ్ల శ్రీకాంత్, నెరళ్ల రవి, నేరళ్ల రాజు, ముదురుకొల్ల గణేష్, పసులోటి కాలి చరణ్, సందిగారి బాలకృష్ణ, మంగలి శేకర్, గజవెల్లి మహేష్, చెప్యాల గౌతమ్, శ్రీరామ్ రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పోతంశెట్టిపల్లి, రాంపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పాల్గొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాను భావిస్తానని, ప్రజల ఆశీస్సులు తమకు ఎప్పటికి ఉండాలన్నారు ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్, మండల యువత అధ్యక్షులు సంతోష్ రావు, కోరబోయిన కాశీనాథ్, మాజీ సర్పంచ్ యాద గౌడ్, గౌడ సంఘం నాయకులు వెంకట్ గౌడ్ (గజిని), ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, సోమ నర్సింలు, శ్రీకాంత్, ఆరే రవీందర్, సురేష్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని గ్రామాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నిజాంపేట గాంధీ విగ్రహం వద్ద మహిషాసురుని బొమ్మను చేసి టపాకాయలు పెట్టి పేల్చారు. టపాకాయలు పేలుతూ భారీ శబ్దాలు రావడంతో గ్రామ యువకులు ఆనందంతో కేరితలు కొట్టారు. గ్రామస్తులు బ్యాండు డప్పుల చప్పుడుతో బయలుదేరి పాలపిట్టను చూసి జమ్మి చెట్టు వద్దకు చేరుకొని పూజ చేసి దేవాలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మీ నర్సింలు, పప్పుల బాపిరెడ్డి, కృష్ణ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై.వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు రంజిత్ గౌడ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, ఆముదరాజు, యూత్ ఉపాధ్యక్షులు పంపరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-టేక్మాల్

మండలంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులు శమీ చెట్టు వద్ద పూజలు నిర్వహించి ఒకరికొకరు అలైబలై తీసుకొని క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. తెలంగాణ పండగలలో ముఖ్యమైన పండగ విజయదశమి అని ఈ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులు తమ ఆయుధాలను యంత్రాలను రైతు పనిముట్లను పూజించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. విజయదశమి రోజు కొత్త పనులు ప్రారంభిస్తే వాటిలో విజయం సాధిస్తామని, సంవత్సరం వరకు తమకు తిరుగు ఉండదనే నమ్మకంతో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పూజలో పాల్గొంటారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్



నవతెలంగాణ- కొల్చారం : క్రీడలు మానసికల్లాసానికి ఎంతో దోహద పడతాయని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్‌లో గత వారం రోజులుగా జరుగుతున్న ఘనపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ మ్యాచ్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేయాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి తనవంతు సహాయం అందజేస్తున్నానని తెలిపారు. ఇందులో భాగంగా జీపిఎల్ సీజన్ 4 లో విన్నర్ విజేతలుగా నిలిచిన శివాజీ వారియర్స్ జట్టుకు రూ.35 వేల నగదుతో పాటు ట్రోఫీ, మోమెంటోలను అందజేశారు. అదేవిధంగా రన్నర్‌గా నిలిచిన జీఎస్‌కే జట్టుకు రూ.25వేల నగదుతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా, టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, చిన్న ఘనపూర్ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పులబోయిన మల్లేశం, జీపిఎల్ నిర్వహకులు తిమ్మారెడ్డి, చరణ్, లక్ష్మీనారాయణ, కృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

- మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ అటు రైతులను ప్రజలను ఆదుకుంటున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, పార్టీ తూప్రాన్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ఏర్పుల లక్ష్మణ్, కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, నాయకులు బైరం సత్య లింగం, శ్రీశైలం గౌడ్, తలారి మల్లేష్, దుర్గారెడ్డి, బాణాపురం రాజు, వెంకట్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ చారి, కార్మిక విభాగం అధ్యక్షులు ఏర్పుల బాల్‌రాజ్, వార్డు అధ్యక్షులు సత్తార్, సర్గల శ్రీనివాస్, బాయికాడి వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శరన్నవరాత్రి పురస్కరించుకుని దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 25వ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రులు పూర్తి అయినందున మంగళవారం విగ్రహ నిమజ్జన కార్యక్రమానికి మెదక్ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాగుండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఆ దేవిని కోరుతున్నానన్నారు. రెండు పర్యాయాలు ఎంపీగా గెలిచిన తాను ఈ సారి అమ్మవారి దయతో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, మహిళలు ఆశీస్సులు అందించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీకి ఆలయ ఉత్సవ కమిటీ వారు శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ హిందూ మత పెద్దల తో పాటు గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, ఉప సర్పంచ్ కాలేరు యోగి, జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు మల్లేష్ గౌడ్, ఆంచనూరి రాజేష్, భూపతి, శ్రీకాంత్, బాబీ, మాతా భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోగొట్టుకున్న ఫోను బాధితురాలికి అప్పగింత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మాలోతు సునీత అనే మహిళ నాలుగు రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ పోయిందని స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చింది. దీనిపై వెంటనే స్పందించిన ఎస్ఐ తాండ్ర వివేక్ సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను, ఒక వ్యక్తి ఆన్ చేయడంతో ఆ సిమ్ సిగ్నల్స్ ఆధారంగా ట్రేస్ చేసి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి ఫోన్‌ను బాధితురాలు సునీతకు అప్పగించారు. దీంతో ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న, లేదంటే గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకెళ్లిన పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి, ఫోన్ ఎవరి దగ్గర ఉన్న బ్లాక్ చేయవచ్చుని, అది ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చుని అన్నారు. కాబట్టి ఈ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాలేశ్వరానికి తరలిరండి



అక్కన్నపేట కాంగ్రెస్ అధ్యక్షులు ఐలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాలేశ్వరం టూరును విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, ప్రాజెక్టులో ఎన్నో లోసుగులు ఉన్నాయని ఆయన అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ 25వ నెంబర్ పిల్లర్ కుంగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా హుస్నాబాద్ ఎమ్మెల్యే గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలమయ్యారని అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులోకి చుక్క నీరు కూడా తేలేని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అసమర్థ పాలన కనిపిస్తోందని అన్నారు. కాబట్టి అక్కన్నపేట మండలంలోని మేధావులు, రైతులు, పాత్రికేయ మిత్రులు ఎవరైనా సరే నేటి కాలేశ్వరం ప్రాజెక్టు టూర్ కు వచ్చి లోసుగులను పరిశీలించాలని తెలియజేశారు.

మంత్రిని కలిసిన కొట్టాల యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర మంత్రి హరీష్ రావును వర్గల్ మండలం నాచారం మాజీ టెంపుల్ కొట్టాల యాదగిరి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. మంత్రిని కలిసిన వారిలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్, గజ్వేల్ పట్టణముకు చెందిన నాయకులు సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నంగునూరు

నవంబరు 5న మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని నంగునూరు మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి దేవులపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. మాదిగ సామాజిక వర్గం రాజకీయకంగా, ఆర్థికంగా రాబోయే ఎన్నికలలో మాదిగలకు 23 అసెంబ్లీ స్థానాలు, మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకురావాలని వర్గీకరణ అంశంపై మాట్లాడే పార్టీలకే మాదిగల మద్దతు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట్లాడిన పార్టీ తొమ్మిది యేళ్లల్లో గడిచిన వర్గీకరణపై ఊసే లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ప్రతి పల్లె గ్రామాల మాదిగ వాడలకు వస్తే అడ్డుకొని తీరుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో తేదీన జరిగే మాదిగల యుద్ధభేరి సభను మాదిగ ఉద్యోగులు మాదిగ కళాకారులు, మాదిగ కవులు, మాదిగ మేధావులు, ఉద్యమకారులు ప్రతి పల్లె నుండి అధిక సంఖ్యలో పాల్గొని మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని కోరారు.

29న జూడో క్రీడాకారుల ఎంపిక

ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 29న స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయి (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) అండర్ 14, 17 బాల, బాలికల జూడో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు 29న ఉదయం 10 గంటల వరకు తగిన ధృవీకరణ పత్రాలతో (10వ తరగతి లోపు చదువుతున్న విద్యార్థులు అయితే పాఠశాల బోనాఫైడ్ సర్టిఫికేట్, ఇంటర్ చదివే విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికేట్)తో హాజరు కావాలని, ఉమ్మడి జిల్లాస్థాయిలో సెలక్షన్స్ కాబడిన క్రీడాకారులకు నవంబర్ 2 నుంచి హన్మకొండ జిల్లాలో జరుగు ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పాల్గొంటారని తెలిపారు. వివరాల కొరకు 9494876376, గన్నె భరత్ రెడ్డి - 9246666472 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-జగదేవపూర్

గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుండి ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. కాగా మంగళవారం నాడు జగదేవపూర్ మండల బీజేపీ నాయకులుతో సమావేశమయ్యారు. గజ్వేల్‌లో మొదటి భారీ బహిరంగ సభలో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొననున్నట్లు బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బిమారి గణేష్ తెలిపారు. జగదేవపూర్ మండల నాయకులు కార్యకర్తలు బారి ఎత్తున తరలించాలన్నారు. వివిధ పార్టీల నుంచి భారీ చేరికలు ఉన్నాయనీ తెలిపారు. మండలంలోని కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పెద్దయెత్తున పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరారు. వచ్చే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. బీజేపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కలిసిన వారిలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం యాదవ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి చందా స్వామి, భీమరి అశోక్, సీనియర్ నాయకులు కొంతం సుధాకర్, ఉపాధ్యక్షుడు కొంతం సుధాకర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి



నవతెలంగాణ-జగదేవపూర్

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన ఘటన జగదేవపూర్ మండలం పరిధిలోని పలుగు గడ్డ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నర్ర సాయిలు రోజు లాగానే తన గేదెను రాత్రి సమయంలో తన వ్యవసాయ పోలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. మరునాడు ఉదయం పోలం వద్దకు వెళ్లేసరికి తాడు తెంచుకొని పక్కన గల విద్యుత్ ట్రాన్సుఫర్మర్ వద్ద ఉద్యుత్ వైరుకు తగిలి మృతి చెందింది. పడిగేదే విలువ సుమారు 1.20 లక్షలు ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పత్తి కొనుగోళ్లపై సీసీఐ సన్నాహాలు



43 జిన్నింగ్ కేంద్రాల ఎంపిక

నవ తెలంగాణ- గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. నిబంధల ప్రకారం కొనుగోళ్లు చేపట్టేలా వ్యాపారులు, మిల్లర్ల నిర్వాహకులకు అధికారులు సూచనలు చేశారు. సీసీఐ (భారత పత్తి సంస్థ) కొనుగోళ్లకు సంబంధించి 43 జిన్నింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. సంగారెడ్డి జిల్లాలో అత్య ధికంగా 3.45 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. సిద్దిపేట జిల్లాలో 1.08 లక్షల ఎకరాలు, మెదక్ జిల్లాలో 33 వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి వేశారు. ఎకరానికి దాదాపు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇప్పటికే కొన్ని చోట్ల పంట చేతికి రాగా మూడు వారాలు గడిస్తే పూర్తి స్థాయిలో వ్యవసాయ మార్కెట్లకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో పత్తి మార్కెట్ ను ఇటీవల మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఇక్కడ నుండి మార్కెట్లోని పత్తి కొనుగోలు ప్రారంభిస్తారు.

పెరిగిన మద్దతు ధర

పత్తికి ప్రభుత్వం మద్దతు ధరను పెంచింది. గతంలో క్వింటాలుకు రూ. 6380 దీనిని రూ. 7021) పెంచారు. సీజ స్ట్రీకిన్ లో కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి పంట ఎదుగుదలపై ప్రతి కూలత నెలకొంది. చీడపీడలు ఆశించి చాలా చోట్ల నష్టం వాటి ల్లింది. ఈ నేపథ్యంలో దిగుబడి తగ్గుతుందని. ఎకరాకు దాదాపు 6 నుంచి 8 క్వింటాళ్లు వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం పెంచిన ధర ఆశాజనంగా ఉన్నా దిగుబడి తగ్గితే రైతులు నష్టాలను చవిచూడాల్సిదేనని ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల నల్ల రేగడి భూములుండటంతో ఎక్కువగా సాగయింది. జిన్నింగ్ మిల్లులు అందుబాటు లోకి రావటంతో ఏటా ఇక్కడే పూర్తి స్థాయిలో పత్తి కొనుగోళ్లు సాగుతున్నాయి. బహిరంగ కొనుగోళ్ల పైనే అందరి దృష్టి నెలకొని ఉంది. ధర ఎక్కువగా ఉందని సీసీఐ రెండేళ్లుగా చేపట్టడం లేదు.

గజ్వేల్ జిన్నింగ్ కేంద్రానికి వచ్చిన పత్తి

ప్రైవేటు వ్యాపారులకే రైతులు అమ్ముకో కావాల్సి వచ్చింది. వ్యాపారులు మద్దతు ధరను మించి కొనుగోలు చేసిన సందర్భంలో సీసీఐ వారితో పాటు గతంలో పోటీ పెరిగి రైతులకు మంచి ధర వచ్చేది. సీసీఐ మద్దతు ధర వరకే కొంటే వ్యాపారులు కూటమి కట్టి ధర పెరగనీయకుండా చూస్తారని రైతులు వాపోతున్నారు. సీసీఐ పోటాపోటీగా కొన్నప్పుడు ధర పెరిగి రైతులకు లాభాలు చేకూ రాయి. కొనేళ్లుగా సీసీఐ వాణిజ్య కొను గోళ్లు చేయటం లేదు. దిగుబడుల నేప థ్యంలో ఈసారి పూర్తిస్థాయిలో సీసీఐ కొంటుందని ఆశిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, జగదేపూర్, రాయపోల్, దౌల్తాబాద్, సిద్దిపేట, నంగునూరు, మిరుదొడ్డి, తదితర మండలాల్లో ఎక్కువగా పత్తి సాగు చేశారు. పత్తి కొనుగోలు విషయంలో సిసిఐ ముందుకు రావడం రైతుల సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా దసరా పండుగ వేడుకలు











నవ తెలంగాణ-మద్దూరు

దసరా పండగ సందర్భంగా మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి సిబ్బందికి జమ్మి ఆకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సిద్దార్థ, అర్చకుడు పానుగంటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: పట్టణంలో వివిధ వార్డులలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండప విగ్రహాల వద్ద మంత్రి హరీశ్ రావు ప్రత్యేక పూజలను చేశారు. మండప నిర్వహకులు మంత్రికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలను చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం విజయదశమి దసరా పండుగ సందర్భంగా మరకత లింగేశ్వర స్వామి దేవాలయం ముందు వేద పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించారు . పట్టణ ప్రజలందరికీ విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, వల్లపు రాజు, జనగామ రత్నమాల బొజ్జ హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థికి కొత్త ప్రభాకర్ రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపామని మండల నాయకులు సిలివేరి రాంరెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం కొత్త ప్రభాకర్ రెడ్డిని స్వయంగా కలిసి జమ్మిని అందజేశారు. అనంత రం దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్ రేణుక మంగ నర్సింలు, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్,నాయకులు చిప్ప నర్సింలు, వెంకట్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో ఉదయం పూట ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జమ్మి వృక్షం వద్ద పూజలు చేసి ఒకరికొక్కరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ జయరాములు ఆశయాలను నెరవేరుస్తాం



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

కామ్రేడ్ కమలాపురం జయరాములు ఆశయాలను నెరవేరుస్తామని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. జయ రాములు 3వ వర్థంతి సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ వద్ద ఉన్న జయరాములు స్థూపానికి మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) పట్ల విశ్వాసంతో సుదీర్ఘకాలంగా పార్టీలో నమ్మకంతో పనిచేసిన కార్యకర్త అని కొనియాడారు. చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక పోరాటాలలో ముందుండి చురుకుగా పాల్గొని పనిచేశారన్నారు. చేర్యాల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా ఉండి గ్రామంలోని అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేశారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జయరాములు కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి కళావతి, రాళ్ల బండి శశిధర్, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, నాయకులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, మేడిపల్లి చందు, బుట్టి చందు, జయరాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు మైనార్టీల అండ



ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

మైనార్టీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ముస్లిం మైనార్టీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఆర్థికంగా సామాజికంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు, షాది ముబారక్ పథకం అమలు, అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో షాదిఖానా ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలియజేశారు. 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతుగా నిలుస్తున్నమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ముస్లిం సోదరులు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, సీనియర్ మైనార్టీ నాయకులు జాఫర్ ఖాన్, విరాసత్ అలీ, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, సిద్దిపేట జిల్లా కో ఆప్షన్ సభ్యులు సలీం, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతిన్, గజ్వేల్ మున్సిపల్ ఆప్షన్స్ సభ్యులు ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం సమీక్ష సమావేశం



నవతెలంగాణ-తొగుట

కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం సమీక్ష సమావేశం నిర్వహించామని మండల ఎన్నికల ఇంచార్జ్ ప్రభాకర్ వర్మ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో ఎంపీ, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమీక్షలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆశీస్సుల మేరకు రాబోయే ఎన్నికల శంఖారావం పూరించడానికి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలుపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ కంది రామ్ రెడ్డి, సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీసీ మష్టి సుమలత కనకయ్య ఉప సర్పంచ్ అలువాల రాజిరెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, కార్యకర్తలు, రైతుబంధు అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. త్వరలో జరుగబోయే కొత్త ప్రభాకర్ రెడ్డి సమావేశం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

ఉచిత అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉచిత అల్పాహారం పంపిణీ మంగళవారం 116 రోజులకు చేరుకుంది. బీఆర్ఎస్ నాయకుడు, మనం ఫౌండేషన్ సభ్యులు ఉత్తునూరి సంపత్ జన్మదిన వేడుకలు ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి అల్పాహారంతో పాటు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పరమేశ్వర చారి కుమార్తె సిద్దిపేట జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ లియో అధ్యక్షురాలు, టుడే ఫర్ టుమారో ఫౌండేషన్ చైర్మన్ అలేఖ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్‌కు రూ.5 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవసేవే! మాధవసేవా!! అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉచిత అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. మా కుమార్తె అలేఖ్యకి అండగా నిలవాలని ఆకాంక్షతో ప్యాకెట్ మనీ రూ.5 వేలు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వారికి అందజేయడం జరిగిందన్నారు. అలాగే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌సీ సంతోష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ నాయకుడు సంపత్ జన్మదినం సందర్భంగా ప్రతి రోజూ ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, సంపత్‌కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ప్రవీణ్, యువజన నాయకులు ఇంద్ర గౌడ్, సాదిక్ పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన యూత్ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన యూత్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బల్నాయక్ తండకు చెందిన లావుడియా రాజు నాయక్, లకావత్ బాలునాయక్. గోనే దేవేందర్, హుస్నాబాద్‌కు చెందిన కార్యకర్తలు న్యలం ప్రదీప్ గౌడ్ సట్ల సురేష్, మార్క కుమార్, మాచర్ల వీరేశం, మార్క శ్రీనివాస్, చిట్యాల చందు, కనుక సంపత్, ఇరుగు సంపత్ కుచనపల్లి, మాచర్ల అఖిల్ కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్, ఎండి హసన్, మండల అధ్యక్షులు బంక చందు, బోనగిరి రజిత, భూక్య సరోజన, వెన్న రాజు, లావుడియా బిఖ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఈటెల రాజేందర్ గారి గెలుపుఖాయం



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ గడ్డ పై బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారి మెజారిటీతో గెలిపించుకుంటామని మర్కుక్ బీజేపీ మండలాధ్యక్షులు తొడుపనూరి రమేష్ గుప్త అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అరాచక, దోపిడి పాలనలో గజ్వేల్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించడానికి గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ రైతులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, కార్మికుల నిరుపేద కూలీలను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలందరూ ఒక్కటై సకల జన నాయకుడు ప్రజల యొక్క కష్టాలు తెలిసిన వ్యక్తి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోనున్నరన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు సామెల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖధిర్ బీజేవైఎం అధ్యక్షులు పత్తి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్, దర్శనాల శ్రీనివాస్, రాజు, కరుణాకర్ ముక్కిడి శాంతమ్మ తదితరులున్నారు.

హుస్నాబాద్ లో విస్తృతంగా వాహనాల తనిఖీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల దృశ్య డబ్బు, మద్యం రవాణా జరగకుండా మంగళవారం హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సీఐ ఎర్రల్ల కిరణ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సెంట్రల్ ఫోర్స్ ఎస్ఎస్బి (సశాస్త్ర సీమ బాల్) అధికారులు సిబ్బందితో కలసి హుస్నాబాద్ పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి సతీష్ మాట్లాడుతూ ఎవరైనా రూ.50వేల కంటే ఎక్కువ తీసుకుని వెళ్ళొద్దన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులకు సరిైన పేపర్లు ఉండాలని సూచించారు. లేనిపక్షంలో డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం కలిగి ఉన్న డబ్బులు పంచుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా ఫ్రీ ఇన్సిడెంట్ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రశాంతమైన ఎన్నికల నిర్వహించడానికి పోలీసుల సూచనలు సలహాలు పాటించాలని తెలిపారు. ఈ వాహనాల తనిఖీలలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, శ్రీనివాస్ కోహెడ ఎస్ఐ తిరుపతి, అక్కన్నపేట ఎస్ఐ వివేక, పోలీస్ సిబ్బంది సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అమెరికాలో అంజయ్యగౌడ్ 108 చందస్సు పద్యాల ఆవిష్కరణ

నవతెలంగాణ-తొగుట



సూది శతకం ఛందస్సు పద్యాలను అమెరికాలో ఆవిష్కరించడం హర్షించ దగ్గ విషయమని అంజయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఫోన్ ద్వారా అంజయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అమెరికా కాలిఫోర్నియాలో వంగూరి ఫౌండేషన్ వారు సిలికా నాంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పదమూడవ సాహితీ సదస్సులో పాల్గొన్నామని తెలిపారు. తను రచించిన సూది శతకం 108 ఛందస్సు పద్యాలను సంస్థ అధ్యక్షులు చిట్టెన్ రాజు, యార్ల గడ్డ లక్ష్మీ ప్రసాద్, కొలుకలూరి ఇనాక్ చేతుల మీదుగా ఆవిష్కరించామన్నారు. కొద్దీ రోజుల క్రితమే అమెరికాకు వచ్చానని పద్యాలను ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు.

ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

నవతెలంగాణ-హుస్నాబాద్



పట్టణ ప్రజలంతా అయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం విజయదశమి దసరా పండుగ సందర్భంగా మరకత లింగేశ్వర స్వామి దేవాలయం ముందు వేద పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రజలందరికీ విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, వల్లపు రాజు, జనగామ రత్నమాల బొజ్జ హరీష్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్, వేద పండితులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా పండుగ సంబురాలు










నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండప విగ్రహాల వద్ద మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వహకులు మంత్రికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలను చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డితో పాటు పలు గ్రామాల్లోవిజయదశమి పండుగను ఘనంగా నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని పాలపిట్టను చూసేందుకు గ్రామస్తులు కలిసికట్టుగా డప్పు చప్పులతో వెళ్లి పాలపిట్టను చూసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారాన్ని సేకరించి ఒకరికి ఒకరు పంచుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లో విజయదశమి పండుగ ఘనంగా నిర్వహించడంతో నూతన ఓరవడి నెలకొంది. మహిళలు బతుకమ్మ పండుగ అనే కాకుండా దసరా రోజు కూడా నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో దసరా పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాయపల్లి గ్రామంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మర్మముల గ్రామంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలు ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నవతెలంగాణ-తొగుట: ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపామని బీజేపీ సీనియర్ నాయకులు విభీషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావుకు దసరా పండుగ జరిగిన సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి జమ్మిని అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: మండల వ్యాప్తంగా శుక్రవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పాలపిట్ట దర్శనం కోసం గ్రామశివారులకు వెళ్లారు. భక్తులందరూ ఆలయాలకు వెళ్లి జమ్మిపూజ నిర్వహించి బంధువులకు, స్నేహితులకు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు, తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట: చందాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎంపీ స్వగ్రామం పోతారంలో కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి దసరా పండుగ సందర్భంగా జమ్మిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఆత్మ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, ఉప సర్పంచ్ రామ చంద్రం, బీఆర్ఎస్ నాయకులు సుభాష్‌గౌడ్, హుస్సేన్ ఉన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: దసరా పండుగ సందర్భంగా మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై షేక్‌యూనుస్ అహ్మద్‌అలీ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి సిబ్బందికి జమ్మి ఆకులు అందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సిద్ధార్థ, అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, పాల్గొన్నారు

నవతెలంగాణ-జగదేవపూర్: మండల నాయకులు దసరా సందర్భంగా రాష్ట్ర మంత్రి హరీష్‌రావును మంగళవారం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి హరీష్‌రావు పార్టీ కార్యాచరణపై పలు సూచనలు చేశారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మీరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ గుండ రంగారెడ్డి, కొండపాక మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, జగదేవపూర్ రైతు బంధు అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, కొండపాక పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పిస్క అమరేందర్ ఉన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : అమ్మవారి దయ అందరిపై ఉండాలని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో రెడ్డి రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 9 రోజులు విశేష పూజలు అందుకున్న అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. మంగళవారం ఎంపీ పెద్దగుండవెల్లిలో పలు మండపాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీకి రెడ్డి రైతు యువజన సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. తదనంతం ఎంపీ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం దుబ్బాక ప్రజలుపై ఉండాలని, పాడి పంట సంవృద్ధి పండాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దింపిన తన గెలుపుకు అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండేలా చూడాలని మొక్కుకున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రైతు యువజన సంఘం సభ్యులు సద్ది రాజిరెడ్డి, చిన్ని సంజీవ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నక్కల బుచ్చిరెడ్డి, రాఘవ రెడ్డి, మల్లారెడ్డి ఉన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్: దసరా పండుగ సందర్భంగా మంగళవారం రాష్ట్ర మంత్రి హరీష్ రావుకు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నివాసంలో ప్రతాప్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పది పైసల నాణాలతో దుర్గాదేవి చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్



దుర్గాదేవి నవరాత్రుల్లో చివరి రోజు సందర్భంగా పది పైసల నాణాలను ఉపయోగించి దుర్గాదేవి చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి సోమవారం అద్దాల మందిరం వద్ద ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ దేవత చిత్రాలు ఎన్నో రకాలుగా ఎన్నో చిత్రించానని వాటన్నిటినీ విభిన్నంగా ఈ చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మలను కన్న అమ్మ దుర్గమ్మ దయ ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. భక్తులు చిత్రాన్ని తిలకించి అద్భుతంగా ఉందని రామకోటి రామరాజును పలువురు అభినందించారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



నవతెలంగాణ-గజ్వేల్

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గ చెందిన పలువురు మైనార్టీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసామన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తిరిగి మైనార్టీలకు పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, పీసీసీ ఉపాధ్యక్షులు జాఫర్, జావిద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవ్ పూర్

మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన రాచమల్ల బాలయ్య (65) కుటుంబసభ్యులను మంగళవారం మండల రజక సంఘం నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవధ్యక్షులు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, రజక సంఘం నాయకులు రాచకొండ సీతయ్య, కుమార్, స్వామి, నాగరాజు శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- గజ్వేల్

మండల పరిధిలోని జాలిగామకు చెందిన కుమ్మరి కనకయ్య, కుమ్మరి భాస్కర్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. మంగళవారం ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని స్నేహితులు తెలిపారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో చోటు చేసుకుంది. మిరుదొడ్డి వైపు నుండి ధర్మారం వైపు వెళ్తుండగా పల్సర్ బైకు మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో వాహనదారుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఉదయం వాకింగ్‌కి వెళ్తున్న పలువురు బైక్‌ను చూసి అక్కడికి వెళ్లేసరికి వాహనదారుడు చనిపోయి ఉన్నట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వ్యక్తి కాసులాబాద్ గ్రామానికి చెందిన భాను ప్రసాద్‌గా గుర్తించారు. విగథ జీవిగా పడి ఉన్న భానుప్రసాద్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు మృత్యువాత

శోక సముద్రంలో ధర్మారం గ్రామం

నవతెలంగాణ-మిరుదొడ్డి




ఒకే కుటుంబంలో రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు మృత్యువాత పడిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రామరాజు నరసయ్య దసరా రోజు ఉదయం అకాల మృతికి గురయ్యాడు. మంగళవారం అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు చేస్తుండగా, నరసయ్య వదిన లక్ష్మీ నరసవ్వ గుండెపోటుతో మృత్యువాత పడింది. ఇద్దరి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు ఇద్దరి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండడంతో బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసింది శూన్యమే

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసింది శూన్యమేనని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళ వారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు కొర్ల మహేష్ బీజేపీకి రాజీనామా చేశారు. వారికి ప్రభాకర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ఉపఎన్నికల్లో దుబ్బాక ప్రజలు బీజేపీకి ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్యే రఘునందన్‌రావు నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ఎమ్మెల్యేను వచ్చే ఎన్నికల్లో ఇంటికి తరమడం ఖాయమని, రానున్న రోజుల్లో దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మల్లుగారి ప్రేమ్ కుమార్, పార్టీ నాయకులు పంజా సత్యం, రవి, దామోదర్ రెడ్డి, నక్కల బుచ్చిరెడ్డి, రాఘవ రెడ్డి, మల్లారెడ్డి, మన్నే సాయిలు, మల్లేశం ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవ తెలంగాణ -రాయపోల్



అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో మంగళ వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ గ్రామానికి చెందిన అరికెల యాదగిరి (48) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. రాత్రి 9 అయిన భర్త యాదగిరి ఇంటికి రాకపోవడంతో భార్య పుణ్యవతి ఫోన్ చేయగా స్నేహితులతో మద్యం తాగుతున్నానని చెప్పాడు. ఇంటికి రాకపోవడంతో యాదగిరి కుమారుడు గ్రామంలో అన్ని వీధులలో వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున వైన్స్ ఎదురుగా ఖాళీ స్థలంలో యాదగిరి మృతి చెంది ఉండటాన్ని చూసి గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతుడు యాదగిరి నెంబర్‌కు ఫోన్ చేయగా అదే గ్రామానికి చెందిన కుమ్మరి శంకరయ్య ఫోన్ లిఫ్ట్ చేశాడు. మృతుడు యాదగిరి సెల్ఫోన్ శంకరయ్య దగ్గర ఎందుకు ఉందని శంకరయ్యను అడగగా రాత్రి యాదగిరి, నాతో పాటు కొందరం కలిసి మద్యం సేవించామని శంకరయ్య చెప్పాడు. కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య పుణ్యవతి కుమ్మరి శంకరయ్యతో పాటు మరికొందరిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగపతి తెలిపారు.

ఈటెల రాజేందర్ గెలుపుఖాయం

నవతెలంగాణ-మర్కుక్



గజ్వేల్ గడపై బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మర్కుక్ బీజేపీ మండల అధ్యక్షులు తొడుపనూరి రమేష్ గుప్త అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అరాచక, దోపిడీ పాలనలో గజ్వేల్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించడానికి గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గ రైతులను ఉద్యోగులను నిరుద్యోగులను, కార్మికులను, నిరుపేద కూలీలను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు సామెల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖధిర్, బీజేవైఎం అధ్యక్షులు పత్తి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్, దర్శనాల శ్రీనివాస్, రాజు, కరుణాకర్ ముక్కిడి శాంతమ్మ తదితరులున్నారు.

మూడు దశాబ్దాలుగా వర్గల్‌తో ఈటెల అనుబంధం

ఈటెలకు బడా నేతల మద్దతు

ముదిరాజ్ సంఘాలు ఈటెల వైపే మొగ్గు

నవతెలంగాణ-వర్గల్



హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కి గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టిక్కెట్‌ను బీజేపీ కేటాయించడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలంతో ఈటెల రాజేందర్‌కి ప్రత్యేక అనుబంధం ఉంది. ఈటెల 1994 నుంచి మండలంలోని శాకారం, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో పౌల్ట్రీ వ్యాపారం చేసేవారు. పక్కనే ఉన్న వర్గల్, ములుగు, గజ్వేల్‌కి చెందిన బడా నేతలతో గత మూడు దశాబ్దాలుగా మంచి సంబంధాలు ఉన్నాయి. గతంలో కూడా గజ్వేల్ నుంచి పోటీ చేయలనుకు న్నప్పుడు రిజర్వేషన్లు కారణంగా విరమించుకున్నారు. ఇటీవల వర్గల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ బడా నేతలు తమకు పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదని తమ అసమ్మతిస్వరాన్ని పెంచి ప్రెస్‌మీట్ పెట్టి చర్చనీయాంశంగా వార్తల్లో నిలిచారు. తమకు సరైన గౌరవం దక్కని చోట తాము ఉండకూడదని నిర్ణయించుకుని ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తే తమ మద్దతు వారికేనని బహిరంగ ప్రకటన చేశారు. ఈ ప్రకటన చేసిన తరువాతే బీఆర్ఎస్ పార్టీ తమ కేడర్‌ని నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో భాగంగానే ఈనెల 20 న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పెట్‌లో 7000 మంది కార్యకర్తలతో గజ్వేల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అసమ్మతిగా ఉన్న కార్యకర్తలను బుజ్జగించినట్లు విశ్వసనీయత సమచారం. వర్గల్ మండల వ్యాప్తంగా ముదిరాజ్ సామాజికవర్గానికి ఎక్కువ శాతం ఓట్లు ఉన్నాయి. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేతలు కొంతమంది ఈటెలతో ఇప్పటికే టచ్‌లో ఉన్నారు, సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తెలుసుకునే అవకాశం లేకపోవడంతో స్థానిక ఓటర్లలో కొంత అసంతృప్తి ఉంది. ఇదే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈటెల అనుచరులు, బీజేపీ నాయకులు ఎత్తులు వేస్తున్నారు. వర్గల్ లోని కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఈటెలకు మద్దతు ఇస్తారా, లేక పార్టీ అధిష్టానం బుజ్జగింపులకు లోబడుతారా అనేది వేచి చూడాల్సిందే.

బీఆర్ఎస్ పాలనలో పెరిగిన అప్పులు



- పీసీసీ ఎన్నికల కమిటీ నియోజకవర్గ కో ఆర్డీనేటర్ మల్యాల సుజీత్ కుమార్
- రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టీకరణ

నవతెలంగాణ-బెజ్జంకి

మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అప్పులు పెరిగాయని పీసీసీ ఎన్నికల కమిటీ మానకొండూర్ నియోజకవర్గ కోఆర్డీనేటర్ మల్యాల సుజీత్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుజీత్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమం పేరుతో బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నీరుపేదలకు అందకుండా బీఆర్ఎస్ నాయకులే వర్తింపజేసుకుని అన్యాయం చేస్తున్నారన్నారు. మూడెకరాల భూ పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని మన స్థానానికి గుర్రె గూడెం గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మరణించిన మంకాల శ్రీనివాస్ మరణం మరువక ముందే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 35 ఎకరాల్లో అందమైన భవనం నిర్మించుకోవడం శోచనీయమన్నారు. బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అసలైన నీరుపెదలకు అందలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌యే అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణను అత్యధిక మేజారిటీతో గెలింపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నాయకులు రత్నాకర్ రెడ్డి, మల్లేశం, శంకర్ పాల్గొన్నారు.

చలో దుబ్బాకను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొగుట



బుధవారం ఉదయం 11 గంటలకు దుబ్బాక కోమటిరెడ్డి రజనీకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తొగుట మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాలని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఘనవిజయం కోసం ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి నిర్దేశం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల కోర్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపసర్పంచ్‌లు, మండల యూత్, టీఆర్ఎస్వీ, సోషల్ మీడియా, బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.